క్లుప్తంగా

గేదెలు ఈడ్చుకెళ్లడంతో వృదుడి మృతి



ఎల్కతుర్తి : కట్టేసిన తాళ్లు విప్పుతుండగా గేదెలు బెదిరి ఈడ్చుకెళ్లడంతో గాయాలపాలై వృద్ధుడు మృతి చెందిన ఘటన భీమదేవరపల్లి మండలంలోని గట్లనర్సింగాపూర్‌లో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన చిట్యాల దేవయ్య (62) తన ఆరు గేదేలను వ్యవసాయ పొలం వద్ద కట్టేశాడు. కాగా సాయంత్రం గేదెల తాళ్లు విప్పుతుండగా అవి బెదిరి తాళ్లు తెంచుకుని పరిగెత్తగా వాటి తాళ్లు కాళ్లకు చుట్టుకుపోగా గేదెలు ఈడ్చుకెళ్లడంతో దేవయ్య తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై సాయిబాబు తెలిపారు.

చికిత్స పొందుతున్న వృద్ధుడు..

ధర్మసాగర్ : మూడ్రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధుడు మృతి చెందిన ఘటన మండలంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. ధర్మసాగర్‌కు చెందిన కళ్లెపు రామస్వామి (60) ఈనెల 12న రోడ్డు మీద నడుచుకుంటూ వెళ్తుండగా ఆటో ఢీకొట్టింది. కుటుంబ సభ్యులు ఆయన్ను వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ముల్కనూర్‌లో..

ఎల్కతుర్తి : మండలంలోని ముల్కనూర్ సబ్ స్టేషన్ వద్ద గడ్డి మందు తాగి ఆత్మహత్యకు యత్నించిన వరంగల్ జిల్లాలోని దుగ్గొండి మండలంలోని స్వామిరావుపల్లెకు చెందిన మోర్తాల నరేష్ (28) ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతుని కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసుత్నట్టు ఎస్సై సాయిబాబు తెలిపారు.

అగ్రంపహాడ్‌లో..

ఆత్మకూరు : మండలంలోని అగ్రంపహాడ్‌కు చెందిన మాదాసి రాజ్‌కుమార్ (40) రెండ్రోజుల క్రితం గడ్డిమందు తాగి ఆత్మహత్యకు యత్నించగా కుటుంబీకులు ఆస్పత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. మృతుని భార్య శారద ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బండి మొగిలికి ఎమ్మెల్యే పరామర్శ



శాయంపేట : నవతరంగాలు పత్రిక ఎడిటర్, ప్రముఖ న్యాయవాది బండి మొగిలిని అతడి తల్లి ఐలమ్మ ఇటీవల గుండెపోటుకు గురై మృతి చెందిన నేపథ్యంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదివారం పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి, నాయకులు దుబాసి కృష్ణమూర్తి, చిట్టిరెడ్డి జయపాల్‌రెడ్డి, గంటా శ్యాంసుందర్‌రెడ్డి తదితరులున్నారు.

తహసీల్దార్‌ను కలిసిన ఎంపీపీ తిరుపతిరెడ్డి

శాయంపేట : తహసీల్దార్ సుభాషిణిని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ రాంశెట్టి లత, పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారెపల్లి నందం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి, నాయకులు పోలెపల్లి శ్రీని వాస్‌రెడ్డి, రాంశెట్టి లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.

సన్మానం



సంగెం : మండలంలోని వంజరపల్లికి చెందిన పొన్నాల గోవర్ధన్ ఇటీవల ప్రకటించిన ఫలితాల్లో ఎస్సైగా ఎంపికయ్యాడు. ఈ క్రమంలో సర్పంచ్ పెంతల స్రవంతి ఆధ్వర్యంలో లక్కమారికాపు సంక్షేమ సంఘం జిల్లా, గ్రామ కమిటీ సభ్యులు గోవర్ధన్‌ను మంగళవారం పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎడాకుల మల్లారెడ్డి మాట్లాడారు. గోవర్ధన్‌ను స్ఫూర్తిగా తీసుకుని యువత ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని సూచించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కూస రవీందర్, కోశాధికారి గోనే మల్లారెడ్డి, యూత్ అధ్యక్షుడు పెండ్లి పురుషోత్తం, మండల అధ్యక్షుడు కద్దూరి సంపత్, కొనకటి ప్రశాంత్, పెంతల రాజ్‌కుమార్, గూడ కుమారస్వామి, కొనకటి మొగిలి, కూస సంపత్ తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : పోలీస్‌స్టేషన్‌లో జెండా వందనం చేస్తున్న సీఐ, తదితరులు



నడికూడ : రెవెన్యూ కార్యాలయంలో జెండా ఎగరేస్తున్న తహసీల్దార్ నాగరాజు



కమలాపూర్ : జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ తడక రాణి



రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

పరకాల, దామెర, శాయంపేట, నడికూడ, ధర్మసాగర్, భీమదేవరపల్లి, కమలాపూర్, ఎల్కతుర్తి, ఐనవోలు, వేలేరు మండలాల్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. మంగళవారం ఊరూరా 77వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండా ఎగరేసి ప్రసంగించారు.

–సాక్షి నెట్‌వర్క్



పరకాల : జెండా ఎగరేస్తున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి



ఐనవోలులో.. ఎంపీపీ మధుమతి



ధర్మసాగర్‌లో జెండా ఎగరేస్తున్న ఎంపీపీ



దామెరలో.. తహసీల్దార్ జ్యోతివరలక్ష్మీదేవి



ఆత్మకూరులో.. కాంగ్రెస్ ఇన్‌చార్జ్ వెంకట్రాంరెడ్డి

పారదర్శకంగా 'గృహలక్ష్మి' ఎంపిక



కమలాపూర్ : మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీనివాస్



శాయంపేట : సర్వే చేస్తున్న అధికారులు

- పరకాల ఆర్డీఓ కె.శ్రీనివాస్

కమలాపూర్ : గృహలక్ష్మి పథకానికి సంబంధించిన లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని పరకాల ఆర్డీఓ కె.శ్రీనివాస్ అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయాన్ని మంగళవారం ఆయన సందర్శించి గృహలక్ష్మి దరఖాస్తులను ప్రత్యక్షంగా పరిశీలించారు. సర్వే చేస్తున్న అధికారులు, సిబ్బందితో సర్వే తీరుపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్డీఓ శ్రీనివాస్ అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నిష్పక్షపాతంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని స్పష్టం చేశారు. సొంత భూమి ఉండి ఇల్లు నిర్మించుకునే వారిని పథకం కింద ఎంపిక చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పల్లవి, ఈజీఎస్ ఏపీఓ రమేష్, సర్వే అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

11 గ్రామాల్లో సర్వే..

శాయంపేట : మండలంలోని 11 గ్రామాల్లో గృహలక్ష్మి దరఖాస్తులను పంచాయతీ కార్యదర్శులు, వీఆర్ఏలు సర్వే చేశారు. దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించారు. దరఖాస్తుదారులు స్థానికులై, స్థలం కలిగి ఇల్లు లేని దారిద్య్ర రేఖకు దిగువన ఉన్న వారిని గుర్తిస్తున్నట్టు అధికారులు తెలిపారు. సర్వేను మండల స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్, ఎంపీడీఓ కృష్ణమూర్తి పర్యవేక్షించారు.



దామెర : సర్వేను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవీలత

ప్రత్యేక అధికారి మాధవీలత పరిశీలన

దామెర : మండలంలోని ల్యాదెల్ల, వెంకటాపూర్ గ్రామాల్లో చేపట్టిన గృహలక్ష్మి దరఖాస్తుల సర్వేను మండల ప్రత్యేక అధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ) మాధవీలత పరిశీలించి మాట్లాడారు. దరఖాస్తులో పొందుపర్చిన వివరాలపై విచారణ చేయాలని తెలిపారు. విచారణను వేగవంతం చేయాలని చెప్పారు. ఆమె వెంట ఎంపీడీఓ రవీందర్, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది, కారోబార్లు, తదితరులున్నారు.

పారిటీ స్కేల్స్ వర్తింపజేయాలి

ధర్మసాగర్ (వేలేరు) : రాష్ట్రంలోని గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో పని చేస్తున్న బోధన సిబ్బందికి గతంలో మాదిరిగా పారిటీ స్కేల్స్ వర్తింపజేయాలని తెలంగాణ గురుకుల ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ (టీజీపీఏ) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రౌతు అజయ్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలోని బృందం రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని మండలంలోని సోడషపల్లిలోని నివాసంలో మంగళవారం కలిసి వినతిపత్రం అందచేసింది. ఈ సందర్భంగా అజయ్‌కుమార్ మాట్లాడారు. ప్రభుత్వ విద్యా శాఖకు వర్తింపజేసే అన్ని జీఓలను గురుకుల సొసైటీలకు అమలు చేయాలని, కుటుంబాలకు దూరంగా సుదూర ప్రాంతాల్లో పని చేస్తున్న వారిని స్వస్థలాలకు బదిలీలు చేయాలని, అన్ని గురుకుల సొసైటీల ఉద్యోగులకు ఏకరూప పే స్కేల్ అమలు చేయాలని, గురుకుల ప్రిన్సిపాల్స్, లెక్చరర్స్‌కు గెజిటెడ్ హోదా కల్పించాలని, మైనార్టీ సొసైటీ పాఠశాలలు, కాలేజీలలో కామన్ ఎంట్రన్స్ ద్వారా అడ్మిషన్లు నిర్వహించాలని, ఉద్యోగులకు క్యాష్ లెస్ ట్రీట్‌మెంట్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ తనుగుల శ్రీనివాస్ తదితరులున్నారు.



వినతిపత్రం అందజేస్తున్న అజయ్‌కుమార్

20న ఆత్మగౌరవ సదస్సు

కమలాపూర్ : ఈనెల 20న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సు నిర్వహిస్తామని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు బాషబోయిన రవీందర్, మండల అధ్యక్షుడు నరిగె ఓడెలు తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సుదీర్ఘ పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో పదేళ్లుగా ఉద్యమకారులు నిర్లక్ష్యానికి గురౌతున్నారని ఆందోళన వెలిబుచ్చారు. తెలంగాణ సాధన ఉద్యమంలో పాల్గొనని, వ్యతిరేకించిన నాటి రాజకీయ నాయకులు ప్రస్తుతం లబ్ధి పొందుతున్నారని చెప్పారు. తెలంగాణ కోసం ప్రాణాలకు తెగించిన ఉద్యమకారులకు పూటగడవడమూ కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమంలో నష్టపోయిన వారిని ఆదుకునేలా తెలంగాణలో ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంతోపాటు ఉద్యమ సమయంలో ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సదస్సుకు ఉద్యమకారులందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఉద్యమకారులు పబ్బు రాజేందర్, జేరుపోతుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనం పెంపునకే 'వసుధ వందనం'



మొక్క నాటుతున్న డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి, తదితరులు

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి

దామెర : గ్రామాల్లో పచ్చదనం పెంపు కోసమే 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్'లో భాగంగా వసుధ వందనం పేరుతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్టు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని ల్యాదెల్లలో మంగళవారం వసుధ వందనం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్‌చందర్‌రెడ్డి మొక్కలు నాటి మాట్లాడారు. మొక్కలు నాటడాన్ని సామాజిక బాధ్యతగా ప్రతీ ఒక్కరూ భావించాలని ఆకాంక్షించారు. పర్యావరణ పరిరక్షణకు వసుధ వందనం దోహద పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు జంగిలి నాగరాజు, కిసాన్ మోర్చా అధ్యక్షుడు పిట్టల రమేష్, మండల ఉపాధ్యక్షుడు మాందాటి శ్రీకాంత్, బూత్ కమిటీ అధ్యక్షులు డేంగు నవీన్, పిడుగు అనిల్, కొలనుపాక సుధాకర్, కలువాల తిరుమలేష్, సుమంత్, విశ్వంత్, అన్నబోయిన రోహిత్, నానబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ధర్మారెడ్డి చొరవతోనే అభివృద్ధి

ఆత్మకూరు : పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చొరవతోనే మండలంలో అభివృద్ధి జరుగుతోందని వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో లబ్ధిదారులకు 12 గొర్రెల యూనిట్లను మంగళవారం ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. మండల సమగ్రాభివృద్ధి కోసం ఎమ్మెల్యే ధర్మారెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని చెప్పారు. లబ్ధిదారులు గొర్రెల యూనిట్లను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా, సామాజికంగా బలపడాలని సూచించారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ ధర్మానాయక్ , బీఆర్ఎస్ పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు పాపని రవీందర్, జిల్లా నాయకుడు వంగాల భగవాన్‌రెడ్డి, మొగిలి పాల్గొన్నారు.



గొర్రెలు పంపిణీ చేస్తున్న వైస్‌ఎంపీపీ, తదితరులు

దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్‌ల పంపిణీ



బస్‌పాసులు తీసుకున్న దివ్యాంగులతో డీఎం అర్పిత, తదితరులు

ఎల్కతుర్తి : మండలంలోని కోతులనడుమ గ్రామంలో దివ్యాంగులకు ఆర్టీసీ హుజురాబాద్ డిపో మేనేజర్ అర్పిత మంగళవారం ఉచిత బస్‌పాస్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఆర్టీసీ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. మెరుగైన సేవలు అందించేలా విలేజ్ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటారని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ బోయినపల్లి రజిత దేవేందర్‌రావు, విలేజ్ బస్ ఆఫీసర్ మహ్మద్ యాకూబ్ పాషా, ఉపసర్పంచ్ రజని పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

- జబర్దస్త్ ఫేం, సినీనటుడు వెంకీ

దామెర : విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని జబర్దస్త్ ఫేం, సినీ నటుడు వెంకీ ఆకాంక్షించారు. మండలంలోని ఒగ్లాపూర్ సమీపంలోని డిస్నీల్యాండ్ ఇ-టెక్నో పాఠశాలలో మంగళవారం నిర్వహించిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని తన మిమిక్రీ, వెంట్రిలాక్విజంతో విద్యార్థులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా వెంకీ మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో ప్రణాళికాయుతంగా చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే కష్టపడే తత్వాన్ని పెంపొందించుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తితో ముందుకు సాగాలని చెప్పారు. తాను ప్రస్తుతం 18 సినిమాల్లో నటించడంతోపాటు ఒక సినిమాకు దర్శకత్వం వహిస్తున్నట్లు వెల్లడించారు. పేద విద్యార్థులకు తన వంతుగా సాయం చేస్తానని ప్రకటించారు. ప్రస్తుత విద్యా సంవత్సరం 10వ తరగతిలో మొదటి 3 ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందిస్తానని తెలిపారు. అనంతరం పాఠశాల యాజమాన్యం వెంకీని ఘనంగా సన్మానించింది. వేడుకల్లో పాఠశాల ముఖ్య సలహాదారులు దయ్యాల మల్లయ్య, దయ్యాల సదయ్య, బాలుగు లక్ష్మీనివాసం, కరస్పాండెంట్ బి.శోభారాణి, డైరెక్టర్లు డి.రాకేష్‌భాను, డి.ధినేష్‌చందర్, భానుచందర్, బుద్దవేణ్‌సూరజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



వెంకీమంకీని సన్మానిస్తున్న డిస్నీల్యాండ్ పాఠశాల యాజమాన్యం

టెన్త్ టాపర్లకు బహుమతుల ప్రదానం

ఎల్కతుర్తి : మండలంలోని కేశవాపూర్ గ్రామానికి చెందిన టెన్త్ టాపర్లకు ఎర్రగట్టు స్మారక సదనం వ్యవస్థాపకుడు పొన్నాల రామయ్య మంగళవారం రూ.10 వేలు చొప్పున మొత్తం రూ.68 వేలు బహుమతిగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా పదో తరగతిలో అత్యుత్తమ గ్రేడ్ సాధించిన విద్యార్థులను ప్రోత్సహించేలా నగదు బహుమతి అందజేసినట్టు తెలిపారు. విద్యార్థులు చదువుల్లో మరింత రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భూపతిరెడ్డి, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థికి బహుమతి అందజేస్తున్న రామయ్య

విద్యార్థులకు నోట్‌బుక్స్, బ్యాగులు పంపిణీ

ఆత్మకూరు : మండలంలోని చౌళ్లపల్లి గ్రామంలోని జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానికుడైన సీఐ కె.రవీందర్ మంగళవారం నోట్‌బుక్కులు, స్కూల్ బ్యాగులు, స్టేషనరీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కంచ రవికుమార్, ఎస్ఎంసీ చైర్మన్ పూజరి తిరుమలేష్, పూజరి ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.



బ్యాగులు పంపిణీ చేస్తున్న సీఐ రవీందర్

సభ్యుల సంక్షేమానికి కృషి

హన్మకొండ అర్బన్: సభ్యుల సంక్షేమానికి సంఘం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని కాకతీయ ఆపరేషన్ థియేటర్స్, అనస్తీషియా టెక్నీషియన్స్ సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నల్ల రాజేందర్, గుగులోతు రాజు అన్నారు. నగరంలోని ఓ హోటల్‌లో మంగళవారం నిర్వహించిన సంఘం తొలి సమావేశంలో వారు మాట్లాడుతూ సంఘం ఏర్పాటుకు సహకరించిన వైద్యులు, ఆస్పత్రుల యజమాన్యాలకు ధన్యవాదాలు తెలిపారు. సంఘంలోని ప్రతి సభ్యుడు నెలకు రూ.200 చొప్పున చెల్లించాలని, బాధిత కుటుంబాలకు అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో మడిపల్లి రమేష్, బైరోజు శ్రీనివాస్, పసునూరి విజయ్, మేకల అశోక్, చిలుక దయాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు రూ.30 లక్షల విరాళం

హసన్‌పర్తి: మండలంలోని చింతగట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి ఓ దాత ముందుకు వచ్చి రూ.30 లక్షలు విలువైన అభివృద్ధి పనులు చేపట్టారు. పాఠశాలలో సుమారు రూ.18 లక్షల వ్యయంతో ఆధునాతన మరుగుదొడ్లు, రూ.10 లక్షలతో కంప్యూటర్ ల్యాబ్, రూ.2 లక్షలతో ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. 'హర్ష కన్‌స్ట్రక్షన్' సహకారంతో 'అన్యధా' ఫౌండేషన్ పర్యవేక్షణలో పనులను స్థానిక బీజీఆర్ గార్డెన్ యజమాని బిల్లా గోపాల్‌రెడ్డి సతీమణి హేమలతారెడ్డి, వారి తనయుడు హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే.వాసంతి అధ్యక్షత వహించగా బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్, స్థానికులు పుష్పలతారెడ్డి, పద్మ, మల్లేశం, భాస్కర్, జ్యోతి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న హేమలతారెడ్డి





సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

వరంగల్ అర్బన్:
9951602875 9505507575
9010299096 9553955722

Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.

ఎన్. కల్యాన్ (S.R) : 8686236437 (ఎల్కతుర్తి)
కె. సుధాకర్ (A.C.O) : 9177258410 (హన్మకొండ)